కథ :

# గొడుగు

పి. మురళీధర్

ఉదయం ఎనిమిదిగంటలౌతున్నది. అప్పటిదాకా ఎండకాసి అప్పటికప్పుడే మేఘాలు కమ్ముకొని కుండపోతగా వర్షం కురవ నారంభించింది. క్వార్టర్ మీది సిమెంటు రేకులు వర్షానికి ధనధనలాడుతున్నాయి. క్వార్టర్ల ముందు నీళ్ల బొలబొల పారుతున్నాయి.

---

సాంస్కృతిక శక్తులకు చెంది నూతన, అర్థాను స్ఫురింపజేసే పదాలను సృష్టించడం చేత యితని భావచిత్రణకు స్తబ్ధత, క్లిష్టత యేర్పడింది. కాని ఇటీవలి కవితల్లో ఈ అలవాటు నుండి తప్పించుకొని చాలా సులభశైలిలో పాఠకునికి తేలికగా అర్థమయ్యేట్లు రాస్తున్నాడు వర్గ విద్వేషంతో కళ్ళు మూసుకొనిపోయి కొత్త సత్యాల నంగీకరించక పోవడం అణచివేతవర్గాలవారి సహజగుణం.

మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా సత్యం సత్యమే !
సత్యం - జనజీవిత కాలమంతా బాధామయంగా గడిచింది;

ప్రతి సత్యమూ - ఒక బాధామయ జీవిత కాలం పిమ్మట
ఒక నూతన యుగంగా మారుతుంది
ఈ నూతన యుగం
పొలాలనూ, ఫ్యాక్టరీలను కౌగిలించుకోవడమే గాక
మిలిటరీ ట్రూప్స్‌ను గూడా ప్రభావితం చేస్తుంది.
రేపు
ఈ యుగం
ఎర్రకోటపై కిరీటం ధరించి
కాలంయొక్క కాలర్‌ను అందుకుంటుంది.
అప్పుడు
మీకు సత్యం అంటే సరియైన అర్థం తెలుస్తుంది.

(సృజన- 39-డిసెంబర్, 72)

శ్యామల ఆడపిల్లలిద్దరికి జడలు వేసి దువ్వెన నెత్తిలో వెంట్రుకలకు చెక్కుకొని గడప దగ్గరికొచ్చి ఆకాశంలోకి చూసింది.

అప్పటికే తయారైన కొడుకు శ్రీకాంత్ లెదర్ బూట్లు డోరీలు కట్టుకొని పుస్తకాల బ్యాగు వెన్నుకు తగిలించుకున్నాడు.

"మమ్మీ నా పుస్తకాలు తడిసిపోతయి." అన్నాడు ఏడుపు గొంతుతో—

"కాసేపాగరాదుర వాన వెల్సినంక పోరాద?" శ్యామల వాన వెలిసేదని తెలిసి కూడా.

"పస్టుబెల్లయిపోతది సిస్టర్ తంతది." తపత బూటుకాళ్ల నేలకేసి బాదుతూ

"మరినేనేం జెయ్యాలే-వానల తడిసిపో" శ్యామల కోపంగా.

శ్రీకాంత్ వానలో తడవడానికి సిద్ధపడ్డాడు.

"ఆగురా! ఆబూట్లు వానల తడుస్తే ఏడికాడికి ఊసిపోతయి. అయింక బూట్లు బూట్లవి ఏడిస్తే మీ అయ్యరంతడు" అన్నది.

ఇద్దరు ఆడపిల్లలు కూడా తయారై సిద్ధంగా ఉన్నారు.

శ్యామల కోపంగా అడుగులు నేలమీద గుద్దుతూ బెడ్‌రూంలోకి వచ్చింది. శ్యామల భర్త కిష్టయ్య రాత్రి బజిలీకి (షిఫ్టుకు) పోయివచ్చి డ్యూటీ బట్టలు విడువకుండానే మంచం మీద అడ్డదిడ్డంగా పడి నిదురపోతున్నాడు.

"శద్దర్లన్ని సత్తెనాశినం. సాకద్దాన్ని నేమన్నగని! పండెటోడు డ్యూటీ బట్టలన్న విడిచిపండడు. ఎవలుజేత్తలేరు డూటీ ఈనేజేత్తండు మాదంచి డూటీ- అవ కగ్గిదగ్గ పిల్లలు స్కూలుకు పోయేటప్పుడే అందుకుంటది పగబట్టినట్టు చెత్రీలు కొనవయ్య అని కాలం పూరైన దగ్గరినుంచి మొత్తుకుంటున్న బోనస్ రానియ్యనే, జీతం రానియ్యనె— ఆఖరుకు కాలం బోయిందిగదా వచ్చేయేడు కొంటననే— అన్నిటికిలేకిడే- ఇసొంటోడు ఇంగ్లీషు మీడియమంట సదివ్వియ్యవట్టె" శ్యామల గులుగుతూ మంచం కింద వెతికింది.

మూడుచెత్రీలు తీసుకొని పిల్లలదగ్గరికి వచ్చింది మూడు గొడుగుల్లో ఒకదానికి మధ్యలో చిరిగింది. ఇంకోదానికి పుల్లలు విరిగాయి. ఇంకొకటి మధ్యలో తీగ విరిగిపోయింది. మూడు గొడుగులు విప్పితీసి చూసింది ఏది పనికొచ్చేలాగునలేదు.

ఏమిచేయాలో పాలుపోక బజార్లోకి చూస్తూ ని చున్నది.

వర్షం కుండపోతగా కురుస్తూనే ఉన్నది. పక్క క్వార్టర్‌లోని ఏజంటు మేనేజరు ఆఫీసులో పనిచేసే క్లర్కు పిల్లలు రంగురంగుల గొడుగులు పట్టుకొని నీళ్లను చిమ్ముకుంటూ వెళ్తూ 'శ్రీకాంత్ నువ్వు స్కూలుకు రావా?" అని అడిగారు.

శ్యామలకు కోపం నపాలానికెక్కింది.

ఆపక్క ఇంట్లోని సర్దార్ (చార్జ్‌హాండు) పిల్లలు ఓవరుకోట్లేసుకొని పోతున్నారు.

"మమ్మీ మాకు స్కూలుకు టైమైతందే?" బిడ్డ శ్రీదేవి గునిసింది.

"నన్నేం చెయ్యమంటరే. ఓ చీర ఇస్త మీద కప్పుకొని పోండి అగో మీ డాడీ పడుకున్నడు ఆయన్ను అడుగుపోండి" శ్యామల ముఖం కందగడ్డజేసుకొని కుర్చీలో కూలబడిపోయింది. నిద్రపోయిన తండ్రిని లేపుతే కసురుకుంటాడని పిల్లలకు తెలుసు.

చిన్నపిల్ల నిర్మల "మాసిస్టర్ కొడుతది." అని ఏడ్వసాగింది.

శ్యామల కోపం పట్టలేక చిన్నపిల్లను రెండు చరిచింది.

చిన్నపిల్ల ఏడుపు ఎక్కువ చేసింది.

ఈ గగబిడలో వంటగదిలో హీటర్ మీద పెట్టిన పాలు పొంగిపోయాయి. సుర్రుమన్న శబ్దానికి ఒటుకేసి పరుగెత్తిన శ్యామల ఆ చిన్నగదిలో గోడకు తల కొట్టుకొని పడబోయి నిలదొక్కుకొని అదంబాదరగా హీటర్‌మీది గిన్నె పట్టబోయి పాలు ఒలికబోసింది. మీగాలు మీద వేడిపాలుపడి చురుక్కుమన్నది—అదేకోపంలో ముందుగదిలోకి వచ్చేసరికి మిగతా ఇద్దరు పిల్లలు చప్పుడు కాకుండా ఏడుస్తున్నారు. శ్యామల దబదబదబ వాళ్లిద్దరికో రెండు అంటించింది. వాళ్లు పెద్దగా ఏడువ సాగిండ్లు.

నిమిషంలో ఇల్లంతా యుద్ధవాతావరణం ఏర్పడేసరికి ఉలిక్కిపడి కిష్టయ్య మంచంలో లేచి కూర్చున్నాడు. అతనికి మొదట ఈపెడబొబ్బల కర్తమేమిటో తెలియలేదు.

"పోరగండ్లారా! ఏందిరాలొల్లి." లేచి పిల్లలు ఏడుస్తున్న గదిలోకి వచ్చాడు.

"నోటికి మంచిమాటరాదు గదా!" శ్యామల గడగడ ఉరిమే మేఘంలాగా ముఖం చేసుకొని కుర్చీలో కూర్చున్నది కాలిన కాలు కన్పిస్తూనే ఉన్నది

"అయ్యోకాలిందా?" అంటాడేమో అనుకున్నది. ఆ మాట అంటే ఆమె కోపం సగం దిగిపొయ్యేదే.

కిష్టయ్యకు అలాంటి కృత్రిమ మాటలు మాట్లాడటం ఇష్టంకాదు. కిష్టయ్యకు పాతగొడుగులు కనిపించాయి. భార్య పిల్లలను కొట్టడంతో కోపం వచ్చింది. ఏమనాలో తోచక వచ్చి తనో కుర్చీమీద కూర్చున్నాడు.

"ఇగ అడుగుండ్లి - మీడాడీనే అడుగుండ్లి" శ్యామల ఎత్తిపొడిచినట్టుగా.

కిష్టయ్య పండ్లు కొరుకుతూ కూర్చున్నాడు.

"తోటి ఆడవాళ్ళు చీరలు కొనుక్కున్నరంటే వాళ్ళకు పై ఆందాని అంటడు అదంటె ఇదంటడు. ఈనే ఉన్నడు లోకంల సత్యవంతుడు. పిసరంత బంగారం కొన్నడా? ఆడిపోరగడ్లు పెరుగుతున్నరు" శ్యామల వానలోకి చూస్తూ.

"మాట్లాడకు. మాట్లాడితే నాది చిన్న కోపంకాదు" కిష్టయ్య.

"మాట్లాడితే ఏంజేస్తవు? జన్మంతవు. మల్ల మీదికెల్లి అందరు సమాన మంటవు" శ్యామల

"ముందు నువ్విక్కన్నుంచిపో." కిష్టయ్య దాదాపుగా అరిచిండు.

"పక్కవాళ్ళు వింటరు." అన్నది శ్యామల.

ఆ మాటకు కిష్టయ్యకు మరీ కోపం వచ్చింది

పిల్లలు బిత్తర పోయి చూస్తున్నారు ... అక్కడుంటే మరీ గొడవ ముదిరి పోగలదని కిష్టయ్య లేచిపోయి బెడ్ రూంలో మంచంమీద కూర్చున్నాడు.

శ్యామలకు కోపం పెరిగిపోయింది కాని వాన హఠాత్తుగా తగ్గిపోయింది. రోడ్డుమీద సైకిళ్లు, ఆటోలు, స్కూటర్లు బర్రు బర్రున పరుగెత్తసాగినయ్ పిల్లలు ఆదర బాదరగా రోడ్డుమీదికి వెళ్ళిపోయారు.

శ్యామల మౌనంగా చాలాసేపు కుర్చీలో కూర్చున్నది. కాలు కాలిన మంట కన్నా లోపల ఎక్కడో తీవ్రమైన మంట మండుకొంది రోడ్డుమీద బొక్కటోపీల వాళ్ళు, చప్పిడి దవడల వాళ్ళు ముఖం శరీరం మొత్తం మసితో మాసిపోయినవాళ్ళు పోతున్నారు. వాళ్ళందరి ముఖాలు చూస్తుంటే శ్యామలకు బాధకలిగేలా అసహ్యం కలుగుతోంది. తనభర్త అట్లాగే వస్తాడు. పక్కింటి క్లర్కు ఎర్రగా బుర్రగా ఇన్ షర్టు చేసుకొని స్కూటర్ మీద వస్తాడు తనకు లోలోపల ఎక్కడో పక్కింటి సువర్చలలాగే ఉండాలనే కోరిక పెరిగి పెద్దదౌతోంది

శ్యామల తల్లిగారు కిష్టయ్య కన్నా కొంచెం స్థితిపరులు. శ్యామల అన్న ఒకడు ఎలక్ట్రీషనీగా గల్ఫ్‌లో చేరి వర్కుషాపులో వేయించుకొని డిప్లొమా పాసై

జూనియర్ ఇంజనీరయ్యాడు. పైగ అతను యూనియన్ లీడర్ బాగా సంపాదించాడు. చిట్టీల వ్యాపారం, వడ్డీవ్యాపారం చేస్తాడు. బ్రాందిషాపులో సగం వాటా ఉన్నది. ఇంకో అన్న హెడ్ వోర్‌మెన్‌గా చేస్తాడు. కిష్టయ్య తమలాగే పైకి రాగలడని శ్యామల నిన్నారు. తన అన్నలు కష్టపడి పైకి వచ్చారనుకుంటుంది శ్యామల.

కిష్టయ్య అదోరకం మనిషి - వర్కుషాపులో ఉంటే కార్మికులతో కలిసి బతికినట్టు ఉండదని గనిమీద వేయించుకున్నాడు. కిష్టయ్య "ఊఁ" అంటే తన అన్నలు కిష్టయ్యకు సహాయం చేస్తారు. కిష్టయ్య "ఊఁ" అనడు పైగా తన ఇంజనీరు అన్న అంటే అతను మండిపడతాడు.

మరింత కిష్టయ్యతో కాపురం ఎదుగు బొదుగు లేకుండా ఇంతే ఉండగలదని శ్యామల విశ్వాసం....ఫలితంగా శ్యామల ప్రచ్ఛన్న యుద్ధం చేయతలపెట్టింది.

కిష్టయ్య మంచంలో పడుకున్నాడేకాని అతని మనసంతా కకావికలై పోయింది తన బతుకు దినదినం నరకంలాగా తయారౌతోంది. సినిమాలకు భార్య తిరుగుతుంటే ఇంట్లో కట్టిపడేసినట్లుగా ఉంటుంది. పోనియ్య అనుకున్నాడు. కాని ఆ సినిమా తాలూకు నటన కుటుంబంలో చొరబడింది ప్రతిదీ చెప్పుతేకాని అర్థం కాదు. "నేను నిన్ను ప్రేమిస్తున్నానని" నోటితో చెప్పాలి. సదా సానుభూతి చూయించాలి. అంత కన్నా చావు మరోటి ఉండదు. పిల్లలను శ్యామల ఇష్టంమీదనే ఇంగ్లీషు మీడియంలో వేసి వాళ్ళను తనకిష్టంలేని సంస్కృతికి అప్పజెప్పాడు. ప్రతిరోజు ఇదే గొడువ - రెండు రకాల జీవితాలై పోయాయి. తనకు స్వచ్ఛమైన బతుకు కావాలి. శ్యామలకు పై పై మెరుగులు కావాలి....శత్రువు ఎక్కడున్నాడు? భార్యాభర్తల మధ్య ఏర్పడ్డ ఈ 'చేదు' ఎట్లా మింగాలి? తను కార్మికులందరిలాగే సాధారణ కార్మికుడు తను తన ఆత్మను అమ్ముకొని....కిష్టయ్యకు పూర్తిగా విరక్తి కలిగింది.

"కిట్టన్నా! ఓ కిట్టన్న" క్వార్టర్ బయట భూమయ్య పిలుస్తున్నాడు.

శ్యామలలేచి ఇంట్లోకి పోబోయింది.

అంతలోనే భూమయ్య లోపలికి వచ్చేసాడు.

"ఏందక్కా- మబ్బులు కమ్మిన వెలుగులు తిరుగున్నవ్?" అన్నాడు చొరవగా

శ్యామల జవాబు చెప్పకుండా లోపలికి నడిచింది.

కిష్టయ్య బయటకు వచ్చాడు.

"నైటుజేసినవా? పగటీలివద్దామనుకున్న - కాని ఉండబుద్ధిగాలే" భూమయ్య చెప్పుకపోతున్నాడు

"నేనే అటు అత్తమనుకున్న- రాత్రి శ్రీ సీమల ట్రబులిచ్చింది, తెల్లందనుక ఓసావు నచ్చిన- కాసేపు అట్ల ఒరిగేటాల్లకు కన్నంటుకున్నది" కిట్టయ్య అంటూనే-

"అట్ల కూర్చో- పేపరు సూడు. నేను చిడిమెల తానంజేసి వత్త" లోపలికి నడిచి శ్యామలతో ఛాయ్ పెట్టుమన్నాడు.

అంటించిన బొగ్గుపొయ్యి భగభగ మండుతున్నది. దానిమీద ఏమీ పెట్టలేదు. శ్యామల మండే పొయ్యినే చూస్తూ కూర్చున్నది కాని లేవలేదు.

భూమయ్య పేపరందుకొని పైకే చదువుతున్నాడు.

శ్యామల లేవనేలేదు. కిట్టయ్య చన్నీళ్ళు కుమ్మరించుకొని శ్యామలనేమన కుండా తనే మూడు కప్పుల ఛాయ్ చేసి ఒక కప్పు శ్యామల దగ్గర పెట్టి - రెండు కప్పులతో భూమయ్య దగ్గరికి వచ్చాడు.

"అక్కకు బాగలేదా ?" భూమయ్య

"కాదు గొడుగులంత పొద్దున్నే చిన్న గొడవ మామూలే" కిట్టయ్య.

"ఇంటింటికి మంటి పొయ్యేగాని మాకు పొయ్యిగాదుగదా!" భూమయ్య.

"మనం ఇనుప పొయ్యిలల్లున్నం" కిట్టయ్య నవ్వుతూ

భూమయ్య ఛాయ్ తాగి కప్పు కడుక్కొచ్చి పెట్టి-

"నిన్న బండి అకాలుకు ఎప్పటిదో కువారం బెట్టుకొని యాభయి ఉల్లు (రంధ్రాలు) కోయలేదని చార్జ్‌షీటిచ్చిండా ? రామసామి అకాలును ఎంటబెట్టుకొని అండర్ మేనేజరు దగ్గరికి పోయిండు. ఆ రొయ్యః పొట్టుగాడు చార్జ్‌షీటు వాపసు తీసుకోలే. మాషిట్టోల్లం బాయిలకు దిగలే- పోలీసోల్లను బాయిమీదికి పిలిపిచ్చిండు. ఇగజూస్కో లేబరోల్లకు అట్ల కోపమచ్చింది. పోలీసోల్లంటరు రామసామిని పట్టుకు పోతమని- మేమంత అడ్డందిరిగినం రామసామి చేసిన తప్పేందోంట ఉందరు లొల్లి బెట్టిండ్లు- పోలీసోల్లు మంటర మంటర కొట్టినట్టిండ్లు - అప్పటికి సెడిరి పేయిండ్లు - రామసామిని టేషన్‌కు పట్టుకు పోయిండ్లు-పొద్దటి బిజిలీ బందుపెట్టినం మల్ల మనం టేషన్‌కు పోవద్దా?" భూమయ్య చెప్పుకపోతున్నాడు.

"నాకైతే, మనకన్నా అండర్ మేనేజరే పోలీసుల పిలిసిండు గనక అయినే రామసామిని ఇడిపించుక రావలె. లేకపోతే మొత్తం బాయిలన్ని బందుపెట్టియ్యాలె నిపిస్తుంది" కిట్టయ్య చెప్పులేసుకొని బయలుదేరిండు.

శ్యామలకు భూమయ్యమీద, కిష్టయ్యమీద పట్టరాని కోపం కలిగింది.... ఆ కోపంలోనే లేచి బియ్యం కడిగి పొయ్యిమీద వేసింది. "ఇంట్లో పిళ్ళు గంగల కలువనియ్యిగని మందంకె ఉరుకుతరు" శ్యామల కసిగా అనుకున్నది.

* * *

"పాత చత్రీలు బాగుచేస్తా -- పాత చత్రీలు" ఒక బొంగురు గొంతు వీధిలో వినిపించింది. అప్పుడు మధ్యాహ్నం ఒంటిగంటవుతున్నది.

శ్యామల వార పత్రిక చదువుతున్నదల్లా దిగ్గున మంచంలోనుండి లేచింది. మళ్ళీ ఆమాట వినిపించలేదు. టేపురికార్డర్లో అర్థంపర్థంలేని పాట పాడుతూ యల్ ఆర్ ఈశ్వరి గొంతు చించుకుంటోంది. శ్యామల టేపునాపి దరువాజ దగ్గరికి వచ్చి నిలుచున్నది. మబ్బు తొలిగిన ఎండ చిత్తు బొత్తుగా దంచుతోంది కుండలో ఉడుక బెట్టినట్టుగా ఉడుకుతోంది.

పిల్లలకు టిఫిన్ క్యారియర్ పక్కింటి క్లర్కుతో పంపింది. ఇంకా కిష్టయ్య రాలేదు.

"బయటకు వెళ్లితే ఇల్లు ధ్యాసలేదు" శ్యామల మనసులో అనుకున్నది. "నాకోసం చూడవద్దు నీకెప్పుడు సమయమైతే అప్పుడు తిను" అంటాడు కిష్టయ్య.

"గొడుగులు బాగుచేసే వాడెక్కడ చచ్చాడో? ఇప్పుడే మునిగి పుత మాయమైపోతాడుగదా! శ్యామల కొంగుతో గాలి విసురుకుంటూ వంట ఇంటిలోకి పోతుండగానే మనసులో అన్న ఇంటిదగ్గర ఏర్ కూలర్ మెరిసింది

"చత్రీలు బాగుచేస్తా: చత్రీలు" మళ్ళీ అదే గొంతు.

శ్యామల మళ్ళీ బయటకు వచ్చేసరికి తన క్వార్టర్ ముందునుండి మాసిన గుడ్డలతను పోతున్నాడు:

"ఇగో ఇటురా" శ్యామల పిలిచింది.

ఛత్రీలతను ఎండకు మనకకమ్మి "పిలుస్తున్నారా అమ్మా?" అన్నాడు అనుమానంగా.

"ఔనయ్యా?" శ్యామల అసహనంగా.

చత్రీల రిపేరర్ సన్నగా పీలగా ఉన్నాడు, నెత్తిమీద నుండి చెమట కారు తోంది. అతని ఎడమ చేతిలో చిన్న సంచీ కుడి భుజ మీద చత్రీ సామాను కొద్దిగా ఉన్నాయి

అతను వచ్చి బురద బురదగా ఉన్న వాకిట్లో ఎక్కడ కూర్చోవాలో తెలియక దిక్కులు చూస్తున్నాడు.

అతను బతికి చెడ్డవానిలాగా ఉన్నాడు. కళ్ళల్లో ఏవో నీలినీడలున్నాయి. అతనికి ఈపని కొత్తలాగున్నది.

"ఆ మెట్లమీద కూర్చో" అని శ్యామల లోపలికి వెళ్ళి మూడు చత్రీలు తెచ్చి ముందు పడేసింది.

అతను ఆ మూడు చత్రీలు పరిశీలించి -- సంచీలో నుండి సామాను తీసి బయట పడేసి బాగుచేయడానికి సిద్ధపడ్డాడు.

"ఇగో ముందే చెప్పుతున్న మూడింటికి కలిపి అయిదు రూపాయలిస్త-అయింక కిరికిరి చేస్తె బాగుండదు" శ్యామల.

అతను ఒకమారు శ్యామల ముఖంలోకి చూశాడు.

"అమ్మా నోరెండుకపోతంది కాసిన్ని నీళ్ళియ్యి" అన్నాడు.

తను చెప్పిన కాడికే బేరం కుదిరినందుకు శ్యామలకు ఆశ్చర్యంగా వున్నది. నిజానికి శ్యామల పదిరూపాయలు ఇస్తాననుకున్నది. అందులో సగం చెప్పితే బేరం పదికి కుదురుతుందనుకున్నది. "ఏదెవ్వడో తన భర్తలాగే ఎడ్డిమాలోకం లాగు న్నాడు" అనుకున్నది

నీళ్ళు తెచ్చి అతనికి ఇచ్చింది అతను గటగట తాగి దాదాపు గంటపాటు కష్టపడి మూడు గొడుగులు బాగుచేశాడు సాయంత్రంపూట బడిలేదని పిల్లలు వచ్చారు. పిల్లలను చూస్తూనే అతని కళ్ళల్లో నీళ్ళూరాయి - శ్రీకాంత్‌ను "ఏం చదువుతున్నావ్ బాబు" అన్నాడు

శ్రీకాంత్ "ఏడవ తరగతి" అని చెప్పాడు.

శ్యామల అయిదు రూపాయలనోటు తెచ్చి అతనికి ఇచ్చింది

"సారు ఏం పని చేస్తడమ్మా...." అతను.

శ్యామలకు తన భర్త హోదా ఎలక్ట్రీషనని చెప్పుకోవడానికి నామోషీ అని పించింది. ఫోర్‌మన్ అని అబద్ధం చెప్పింది.

"అట్లనా?" అన్నాడు అతను సామాను సదురుకొని పోబోతూ....

శ్యామల ఆశ్చర్యంతో నోరుతెరిచి నిలుచున్నది. అతని ముఖంలో భావం చూసి ఆ భావం తనకు పరిచయమైందే. తన అన్నల ప్రస్తావన వచ్చినప్పుడు కిష్టయ్య ముఖంలో చాలాసార్లు అలాంటి భావమే చూసింది

"ఎందుకడిగినవయ్యా!" శ్యామల పోబోతున్న అతన్ని ఆపి అడిగింది.

అతను తలవంచుకొని నిలబడి "మా అసోటివాళ్ళేమోనని అడిగిన అమ్మా! మీరు పెద్దలోకులు మా తిప్పల్లు ఏం తెలుస్తయి? నా కడుపుల చెప్పరాని దుక్క-మున్నది. ఒకప్పుడు ఇగో ఇంతకన్న పెద్ద క్వార్టరు కంపినీ ఉద్యోగముండేది. మీ పిల్లల ఈడున్న నా ముగ్గురు పిల్లలు ఇంగ్లీషు చదువులే చదివెటోల్లు" అతను విట్లూ ర్చాడు. అతని గొంతులో గురగుర. "నా కొడుకిప్పుడు డబల్ రొట్టెలమ్ముతండు"

శ్యామలను ఏదో అడుగాలని పుస్తకాల బ్యాగులు ఇంట్లోపడేసి బయటకు వచ్చిన పిల్లలు తల్లిముఖం చూసి ఏమి అడుగకుండానే నిలుచున్నారు.

"మరి గీసెందుకు చేస్తున్నవ్?" శ్యామల.

"నేను కాగజ్‌నగర్‌ల సర్‌సిల్క్ బట్టల మిల్లుల ఇరువైఏండ్లు వెల్డర్ పని జేసిన మేనేజుమెంటు మిల్లు మూసింది. ఇగో నేను గీ అవతారమెత్తిన" అతను.

"అట్లనా? వెల్డర్ వైతే మరింకేదన్న పనిదొరకదా?" శ్యామల.

"ఏడదొరుకుద్దమ్మ! అంతటా గిట్లనే ఉన్నది గిప్పుడు పనిజేసేటోని అక్కెర

తీరింది. మిషన్లు అన్నిపనులు చేస్తున్నయి. మీ సింగరేణిల ఆఫీసులసుట్టు తిరిగి తిరిగి సచ్చిన- ఏడనన్న చిన్న కొల్వునాలల్లజేత్తామంటే పొద్దున ఎనిమిదింటికి పనిల కెక్కితె రాత్రి తొమ్మిదింటిదాక పని-ఇచ్చేటియి ఇరువై రూపాయలు- గీకాలంల బతుకుడు కష్టం".

శ్యామలకు సర్‌సిల్క్ మూతపడటం-అందులో పనిచేసేఎనిమిది వేలమంది ఉద్యోగాలు కోల్పోవడం తెలుసు. తన భర్త కిష్టయ్య అతని మిత్రులు అనేకమార్లు బిగ్గరగా చర్చించుకోగా విన్నది....

"ఇరవైఏండ్లు ఉద్యోగం చేసినంటున్నవ్. ఉద్యోగం ఉండగానే ఏమన్న సంపాయించుకుంటే గిసోటి కష్టకాలంలో అక్కెరకు రాకపోవునా?" శ్యామల అమాయకంగా అడిగింది.

"ఎవడన్న అచ్చే అందాని కాదంటాడా? కంపెనోడు చేతికి మూతికి అంట కుంటనే జీతాలిత్తడు."

"మరి మీ కంపిన్ల సంపాయించుకున్నోడే లేడా?" శ్యామల మనసులో తన అన్నలు మెదిలారు.

"మందిని ముంచెటోడు ఏడనైన సంపాయిత్తడు. అవ్వా నెత్తురు తాగాలె. అడ్డీలకియ్యాలె కంపెనోనికి లేబరోనిమీద సాడీలు సెప్పాలె-గట్లాంటి కుక్కబతుకు బతికే బదులు...." అతను కాంద్రకిచ్చి ఉమ్మేశాడు.

శ్యామల విశ్వాసం దెబ్బతిన్నది. నిజానికి శ్యామలకు సంపాదనంటే ఎవరినో ఒకరిని ముంచడమేననే విషయం తెలియనిదికాదు. భర్త ఈమాట చెప్పితే వెంటనే అంగీకరించేది, భర్తముందు తన ఓటమి ఒప్పుకోదు. శ్యామల ముఖంలో మొదట కోపం ఆ తరువాత ఓటమి కనిపించాయి.

చెత్రీల రిపేరర్ ఉద్విగ్నమైఉన్నాడు అతన్నికదిలిస్తే అంతూపోతూలేకుండా మాట్లాడతాడు గతరెండు సంవత్సరాలుగా అతను కప్పించిన వాటికల్లా తనదీన స్థితిని చెప్పుకుంటూనే ఉన్నాడు

"కోప్పడకమ్మా....మన ఒంట్లె నెత్తురున్నంతవరకు ఇగోగిసోటి క్వార్టర్లు, ఉద్యోగాలిస్తరు. ఒంట్లెనెత్తురు జుర్రుకుంటరు వాళ్లకు ఈదునియల కన్నబిడ్డలు కట్టుకున్న పెండ్లాల కాడకూడ లాభంగావాలె-మా కంపెనోడు అందినకాడికి కంపెనిలయి తిన్నడు ఈదుకాణం ఎత్తేసి ఇంకోరెండు కార్ఖానాలు కడుకడు గవర్నమెంటు లైసెన్సులిత్తది. మువ్వనసిన్న తప్పుజెత్తెరా నాలేసతన్నే గవర్నమెంటు గిట్ల కోట్లకు కోట్లు ముంచుతే గొప్పోడంటది. యూనియన్లు దొంగలు....అమ్మా! నాకిప్పుడైతే గీదునియల ఒకన్నొకడు పీక్క తినుడు తప్పమరింకేది కన్పిత్తలేదు. ఇగో గీన అరటిపండ్లు కూరగాయలు, డబల్ రొట్టెలు అమ్మెటోల్లంత మావోల్లే—మీతీరుగనే క్వార్టర్ల ఉరిదెటోల్లు—ధైర్నం చెడ్డోల్లు ఉరిబెట్టుకచ్చిండ్లు — కన్నబిడ్డల అమ్మ

## 'జులూస్'
దర్శన్

"అబ్బ ! ఏం ఎండ ?" అనుకున్నాడు కృష్ణ పాపయ్యపేటచమన్ దగ్గరికి రాగానే, అక్కడ మూడురోడ్లకూడలివుంది. చమన్ ఎప్పుడో రూపుమాసి పోయినా పేరింకా అలాగేవుంది. అప్పుడు సమయం తొమ్మిదిన్నర అవుతుంది. సూర్యుడు అప్పుడే మేడలపై నించి తలెత్తాడు. ఐనా ఉక్కగావుంది. సెప్టెంబర్ మాసంలో ఉండాల్సిన చెమ్మ, చలీలేవు ఉక్కగా వుంది.

అక్కడ ఒకనిమిషం ఆగి జేబులోంచి కర్చీఫ్ తీసి ముఖాన్ని తుడుచుకుని రోడ్డునిదాటి ఎల్లమ్మబజార్ వైపువెళ్ళే సందులోకి దూరాడు కృష్ణ. చేతిలో న్యూస్ పేపర్ చుట్టివున్న వస్తువేదో ఒకమూరెడు పొడుగువుంది. దాన్ని ఆ చేతినుంచి ఈ చేతికి మార్చుకుంటూ రెండోచేత్తో అప్పుడేవస్తున్న నూనూగు మీసాల్ని తడుము కుంటూ పెద్దపెద్ద అంగలు వేస్తూనడుస్తున్నాడు.

మల్లెపాడ హైస్కూలు పక్కనించి నడుస్తూ ఎందుకైనా మంచిదని అతడు పక్కనే వున్న మసీదు సందులోకి తిరిగాడు. అతని అనుమానం నిజమే. సూటిగా వెళితే ఎల్లమ్మ బజారు సారాదుకాణం దగ్గర పోలీసులో వాళ్ళతొత్తులో ఉండితీరుతారు. అతను దారిమార్చి ముస్లిం వీధిలోకి ప్రవేశించటం కొంతనయం. ఆవీధిలో ఇళ్ళన్నీ

---

కున్నరు. కోపమూసనోడు సెట్లు గుట్టలు పట్టుకపోయిండు" అతని గొంతు ఖంగు మని మోగింది

చెప్పడం మధ్యలోనే ఆపేసి అతను ఎర్రటెండలో రోడ్డుమీది కెక్కాడు. ఇప్పుడతను చెత్రీలు బాగు చేయడం గురించి పూర్తిగా మరిచిపోయాడు. "పాపంపం డుతది....అప్పుడు హరిహరాదులు అడ్డంవచ్చినా దొంగల పనిపడ్తరు." పెద్దగా అనుకుంటూపోతున్నాడు.

శ్యామల మనసుపూర్తిగా చెదిరిపోయింది. ఆర్ద్రితతో, కోపంతో తన మిత్రులతో కిష్టయ్య పదేపదే చెప్పే మాటలు గజిబిజిగా - ఇప్పుడామెకు రెండుమోహరించిన ప్రపంచాలు కన్పించాయి. తనభర్త చెత్రీలు బాగుచేసే అతను ఒకే ప్రపంచంలో నిలుచున్నారు. వీళ్లిద్దరు తమ శత్రువులతో రాజీ పడదలచుకోలేదు. అంటే - తన పిల్లలు, తనకలలు- అన్నికుప్ప కూలిపోతాయా?

ఆకాశం కుప్పకూలి తనమీద తనపిల్లలమీద పడుతున్నట్లుగా శ్యామలకు తోచింది. పిల్లలను దగ్గరికి తీసుకొని కుర్చీలో కూలబడ్డది.

"కుప్పకూలే ఆకాశానికి ఎవరు చేతులడ్డం పెట్టలేరా? " శ్యామల మనసు మూలుగుతోంది.

చిత్రంగా కూలిపోతున్న ఆకాశానికి తనభర్త తన మసి చేతులు అడ్డం పెట్టాడు కిష్టయ్య మిత్రులంతా కిష్టయ్య చేతులతో చేతులు కలుపుతున్నారు. వాళ్ళంతా అదేపనిలో ఉన్నట్లుగా శ్యామలకు అర్థమైంది.